### సమస్యల పరిష్కారం కోరుతూ ...

## అంగన్‌వాడీ కార్యకర్తల ర్యాలీ



కంబదూరులో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

**కంబదూరు:** తమ సమస్యలు పరిష్కరించాలంటూ మండల కేంద్రమైన కంబదూరులో మంగళవారం అంగన్‌వాడీలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించా రు. స్థానిక ఆర్టీసీ బస్టాండు నుంచి చెక్ పోస్టు వరకు ర్యాలీ సాగింది. 30 ఏళ్లగా చాలీ చాలని జీతాలు ఇస్తూ తమతో వెట్టి చాకిరి చేయిస్తున్నారని వారన్నారు. ఎన్ని సార్లు ఆందోళన చేసినా పట్టించుకున్న వారే లేరన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. తహసీల్దారు ఖాజామోహిద్దీన్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ నా యకులు రంగనాథ్, అంగన్‌వాడీ కా ర్యకర్తలు లక్ష్మీదేవి, విజయమ్మ, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వం అనుసరిస్తున్న ....

## ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించండి

### జేఏసీ పిలుపు



ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మాట్లాడుతున్న జేఏసీ నాయకులు



సమావేశానికి హాజరైన అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు

కళ్యాణదుర్గంటౌన్, సెప్టెంబర్ 7 (ఆన్‌లైన్): కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలతో పాటు కర్షక, పేద, బడుగు బలహీన వర్గాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని అడ్డు కోడానికి ఉద్యమించాలని జేఏసీ అధ్యక్షుడు జే మాధవ, ముద్దినాయనపల్లి వెంకటేశులు, వీఆర్వో వెంకటేశులు, ఏపీటీఎఫ్ నాయకులు జీ వెంకటేశులు పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు అన్ని వర్గాల ఉద్యోగులు తమ విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారని వారు పేర్కొన్నారు. ప్రజల నడ్డి విరిచే విధంగా నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయని, వీటిని వెంటనే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. అధిక ధరలను నియంత్రించడంతో పాటు ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టంగా అమలు పరచాలని, ఖాళీగా వున్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, విద్యారంగంలో కేంద్ర ప్రభుత్వ పెత్తనాన్ని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. టీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు. కార్యక్రమంలో జే నాగరాజు, జీ మంజునాథ, నరసింహులు, ఆనందరెడ్డి, జే భాస్కర్, నారాయణ, గోపాలకృష్ణ, చల్లాకిషోర్, ఏఎన్ఎంల అసోసియేషన్ సభ్యులు అంజినమ్మ, పాతక్క, సత్యవతి, అంగన్‌వాడీ కార్యకర్తల యూనియన్ జిల్లా కార్యదర్శి సుశీలమ్మ, తాలుకా అధ్యక్షుడు రాజమ్మ, నరసింహారెడ్డి, నాగరాజ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 108 సేవల్ని సద్వినియోగం చేసుకోండి

### వివేకానంద కళాశాలల విద్యార్థుల అవగాహన సదస్సులో వక్తలు



సదస్సులో మాట్లాడుతున్న వివేకానంద డిగ్రీ కళాశాలల గౌరవ సలహా దారుడు వెంకటేశులు



108 సేవల్ని విద్యార్థులకు వివరిస్తున్న ఆ శాఖ సిబ్బంది

కళ్యాణదుర్గంటౌన్, సెప్టెంబర్ 7 (ఆన్‌లైన్): రాష్ట్ర ప్రజలకు అత్యవసర సేవల్ని అందించడానికి ప్రవేశపెట్టిన 108 సేవల్ని దుర్వినియోగ పరచకుండా సద్వినియోగం చేసుకోవాలని డివిజన్ మేనేజర్ అంజినరెడ్డి, వివేకానంద డిగ్రీ కళాశాలల గౌరవ సలహా దారుడు వెంకటేశులు పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక వివేకానంద కళాశాలల విద్యార్థులకు 108 సేవలపై ప్రిన్సిపాల్ పద్మావతమ్మ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్క రూపాయి కూడ ఖర్చు లేకుండా 108 సేవల్ని వినియోగంచుకోవచ్చన్నారు. అలాంటి తప్పుడు ఫోన్ కాల్స్‌తో విలువైన కాలాన్ని వృథా చేయకండని కోరారు. బాధితుల్ని ఎలా ఆసుపత్రికి తరలించేది సోదాహరణంగా విద్యార్థులకు 108 సిబ్బంది వివరించారు. సమావేశం లో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టీ రామలింగప్ప, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్, హిందూపురం డివిజన్ ఇన్‌చార్జ్ భాస్కర్ బాబు, ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ హరి, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గురువేపల్లి నరసింహులు, రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

### టీటీడీ పాలక మండలి చైర్మన్ స్థానాన్ని...

## మాదిగలకు కేటాయించాలి

### ఎమార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎస్ రాజు



కళ్యాణదుర్గంలో బైకు ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**కళ్యాణదుర్గంరూరల్:** సమాజంలో మాదిగలు కుల వివక్షకు, అణిచివేతకు గురవుతున్నారని, వారికి సామాజిక హోదకల్పించాలంటే ప్రభుత్వం టీటీడీ చైర్మన్ స్థానాన్ని వారికే కేటాయించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎస్‌రాజు డిమాండ్ చేశారు. మాదిగల ప్రభంజన బైకు యాత్ర మంగళవారం కళ్యాణదుర్గం పట్టణానికి చేరింది.పట్టణంలో బైకు ర్యాలీ నిర్వహిస్తూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్‌రాం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగల వ్యతిరేక ప్రభుత్వంగా పనిచేస్తోందన్నారు. మాదిగలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం కల్పించకపోతే ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా నాయకులు తీర్థ, పేరూరు శ్రీరాములు, పర్వతప్ప, మల్లికార్జున, వన్నూరుస్వామి, ఆంజనేయులు, రామాంజనేయులు, న్యాయవాది ఆంజినేయులు, గోపి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్త మృతికి సంతాపం

కళ్యాణదుర్గంటౌన్, సెప్టెంబర్ 7 (ఆన్‌లైన్): అంకిత భావంతో ఉద్యోగ బాధ్యతల్ని నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో అంగన్‌వాడీ కార్యకర్త రాజేశ్వరి మృతి చెందడం బాధాకరమని సీడీపీవో అరుంధతి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని విద్యానగర్‌కు చెందిన రాజేశ్వరి మృతి చెందడం పట్ల ఆమెతో పాటు అంగన్‌వాడీ, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సుశీలమ్మ, తాలుకా అధ్యక్షులు రాజమ్మ, తులసి, నాగలక్ష్మి, తిప్పేరమ్మ, కొల్లక్క, రాధ, శారదలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి చెందిన రాజేశ్వరి ఇంటి వద్దకు వెళ్లి ఆమె భౌతిక కాయానికి పూలమాలలు వేసి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆమె సంతతిని ఆదుకుంటామని సీడీపీవో స్పష్టం చేశారు. ఆమె మృతికి పట్టణంలోని పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు తమ సంతాపం వ్యక్తం చేశారు.

## హలో ఆన్‌లైన్



బురదమయంగా మారిన ప్రధాన రహదారి

ప్ర: కంబదూరులో ప్రధాన రహదారంతా బురదమయంగా మారింది..?

**జగదీష్, కంబదూరు**

జ: నిధులు వచ్చిన వెంటనే బాగు చేస్తాం.

**సరోజమ్మ, సర్పంచ్ ,కంబదూరు**

ప్ర: డ్రైనేజీలో మురికీనీరు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది.?

**పార్వతమ్మ, వడ్డె కాలనీ, కంబదూరు**

జ: ప్రతి ఒక్క డ్రైనేజీని తప్పకుండా శుభ్రం చేయిస్తాం. నిధుల సమస్య వెంటాడుతుండడంతో ఏమి చేయలేకపోతున్నాం.

**సరోజమ్మ, సర్పంచ్ ,కంబదూరు**

ప్ర: అండేపల్లిలో మినరల్ వాటర్ ప్లాంటన్ ఏర్పాటు చేయండి..?

**మల్లేష్, అండేపల్లి**

జ: ఫ్లోరైడ్ ఉన్న గ్రామాల్లో మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి ప్రతి పాదనలు పంపాం. అలాగే అండేపల్లిలోనూ ఏర్పాటుచేస్తాం.

**సుధాకర్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ**

(ఆన్‌లైన్, కంబదూరు)

## మన కంబదూరు మండలం

### గత వారం సమీక్ష



ఎంపీడీవోతో వాగ్వాదానికి దిగిన జడ్పీ విపక్ష నేత రామ్మోహన్ చౌదరి

**సెప్టెంబర్,1:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ వర్ధంతి ఏర్పాట్లలో కాంగ్రెస్ నాయకులు నిమగ్నమయ్యారు.

**సెప్టెంబర్,2:** వైఎస్సార్ ప్రథమ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.

+ ఆర్డీవో ప్రభాకర్ పిళ్లై స్థానిక సివిల్ సప్లైస్ గోడౌన్‌ను తనిఖీ చేశారు.

+ మర్రిమాకులపల్లి డీలర్‌పై గ్రామస్థులు ఆర్డీఓకు ఫిర్యాదు చేశారు.

**సెప్టెంబర్,3:** 2009 పంటల బీమాను మంజూరు చేయాలని సీపీఐ, టీడీపీ నాయకులు స్థానిక తహీసీల్దార్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేశారు.

+ అర్హులైన వృద్ధులకు పింఛన్లు అందలేదని స్థానిక ఎంపీడీవో నిజామోహిద్దీన్‌తో జడ్పీ విపక్షనేత రామ్మోహన్ చౌదరి వాగ్వాదానికి దిగారు.

**సెప్టెంబర్,4:** ములకనూరు, మర్రిమాకులపల్లిఓ పౌష్టికాహార వారోత్సవాలపై ర్యాలీ నిర్వహించారు.

+ పాళ్లూరులో గ్రామ కో-ఆర్డినేటర్లకు శిక్షణతరగతులు నిర్వహించారు.

**సెప్టెంబర్,5:** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి (70) మృతి చెందాడు. మంత్రి, ఎంపీ, ఎమ్మెల్సీ సంతాపం తెలిపారు.

**సెప్టెంబర్,6:** ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పీడీ రాజశేఖర్‌రెడ్డి, ములకనూరు ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్‌ను ఘనంగా సన్మానించారు.

+ రాజీవ్ యువశక్తి యూనిట్లు మంజూరు చేయాలని రాజీవ్ యువశక్తి అభ్యర్థులు స్థానిక ఎంపీడీవో నిజామోహిద్దీన్‌కు వినతిపత్రం సమర్పించారు.

(ఆన్‌లైన్, కంబదూరు)